# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 14 అక్టోబరు, 2026 | పేజీలు : 08


## దసరా నుండి జిల్లాలో పత్తి కొనుగోళ్లు ప్రారంభించాలి

### అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** దసరా నుండి జిల్లాలో పత్తి కొనుగోలు ప్రారంభించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ లక్ష్మీ కిరణ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని 9 వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో 23 సిసిఐ కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేయాలని అన్నారు. పత్తి కొనుగోలు చేసేందుకు అన్ని కొనుగోలు కేంద్రాలలో తూకం యంత్రాలు, తేమ శాతం కలిసి యంత్రాలు సిద్ధం చేయాలని అన్నారు. రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలవకుండా కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి దుర్గం ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా తూనికలు మరియు కొలతల అధికారి శివరంజని, సిసిఐ అధికారులు, పత్తి మిల్లర్లు, మార్కెటింగ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** భూముల రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో భూముల రీసర్వే, 22ఏ, జి.ఓ. నెం. 59 తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలంలో రెండు గ్రామాలను ఎంపిక చేసి రీసర్వే పనులు చేపట్టాలని, ఇందు కోసం రెండు ప్రత్యేక సర్వే బృందాలను ఏర్పాటు చేసి సమాంతరంగా సర్వే ప్రక్రియను కొనసాగించాలని సూచించారు. మండల స్థాయిలో తహశీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, జూనియర్ అసిస్టెంట్, లైసెన్స్‌డ్ సర్వేయర్, గ్రామ పంచాయతీ అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రీ సర్వే పనులను పర్యవేక్షించాలన్నారు. నిర్దేశిత కార్యాచరణ ప్రణాళిక ప్రకారం సర్వే పనులు సజావుగా జరిగేలా చూడటంతో పాటు, ప్రతిరోజూ పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. 22ఏ జాబితాలో ఉన్న భూములకు సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల్లో ఉన్న ఓపెన్ ప్లాట్లు, ఇళ్లు, ఫ్లాట్ల క్రమబద్ధీకరణకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించేటప్పుడు సంబంధిత రికార్డులు, ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రతిరోజూ పర్యవేక్షిస్తూ వాటి పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ మెమోలు, మార్గదర్శకాలు, నిబంధనలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు సంబంధించిన భూ సమస్యలను సకాలంలో పరిష్కరించడంతో పాటు, చేపట్టిన పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమకుమారి, అన్ని మండలాల తహశీల్దార్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.






పరిహారం ఇవ్వకుండా పంటను ధ్వంసం చేయడంపై నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే బాధిత రైతులు మండిపడ్డారు. భూములు కోల్పోతున్న రైతులకు ఎలాంటి పరిహారం చెల్లించకుండా రైతులకు సమాచారం లేకుండా పంటలను తొలగించడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అడ్డుకున్నారు.

## ఉత్సవ రథం పనులు కలెక్టర్ పరిశీలన



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** భద్రకాళి దేవాలయంలో రథోత్సవం నిర్వహణకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో రూపుదిద్దుకుంటున్న ఉత్సవ రథం పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. రథోత్సవ ఏర్పాట్ల వివరాలను ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, ఆలయ కార్య నిర్వహణాధికారి సునీత ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఆలయ మాడవీధుల్లో ఉత్సవ రథం సజావుగా తిరిగేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. భద్రకాళి చెరువులో తగినంత నీటి వసతి లేనందున తెప్పోత్సవానికి తాత్కాలికంగా నీటి కొలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ ఎస్ఈ రాంప్రసాద్, అధికారులను ఆదేశించారు. అదేవిధంగా భద్రకాళి తాగునీటి జలాశయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సాగునీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. భద్రకాళి తాగునీటి జలాశయానికి దేవాదుల నీరు చేరేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ రాజ్ కుమార్, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఇరిగేషన్ డీఈ మధుసూదన్ రెడ్డి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పని ప్రదేశాల్లో మహిళా ఉద్యోగులకు రక్షణ, తగిన గౌరవం కల్పించాలి




### పోలీస్ కమిషనర్ రశ్మీపేరుమాళ్

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** పని ప్రదేశాలో మహిళా ఉద్యోగులకు తగిన రక్షణ, గౌరవం లభించేలా సురక్షితమైన, సమ్మిళిత వాతావరణం అందించటం. అధిక ప్రాధాన్యత అని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రశ్మీపేరుమాల్ అన్నారు. మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అవగాహన, పరస్పర గౌరవం ద్వారా మహిళా పోలీసు అధికారులలో ఆత్మవిశ్వాసాన్ని, సాధికారతను పెంపొందించడమే లక్ష్యంగా 'జెండర్ సేన్సిటైజేషన్' పై నిర్వహించిన సమావేశంలో సిపి రశ్మీ పేరుమాల్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సిపి మహిళా పోలీస్ సిబ్బందితో నేరుగా ముఖాముఖి గా సంభాషించారు. పోలీస్ శాఖలో లింగ సమానత్వం, మహిళల పాత్ర, ఎదుర్కొంటున్న సవాళ్లు మరియు పని ప్రదేశంలో అనుకూల వాతావరణం కల్పించడంపై ఆమె సుదీర్ఘంగా చర్చించారు. విధి నిర్వహణలో మహిళా సిబ్బంది ఎదుర్కొనే సవాళ్లను అర్థం చేసుకుంటూ, పరస్పర గౌరవంతో పనిచేసినప్పుడే నిజమైన సాధికారత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మహిళా పోలీసులు తమ అభిప్రాయాలను, క్షేత్రస్థాయి అనుభవాలను మరియు సమస్యలను సిపి దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. పోలీస్ వ్యవస్థలో మహిళలు శారీరక, మానసిక దృఢత్వంతో పాటు పరస్పరం గౌరవించుకుంటూ, ఒకరికొకరు మద్దతుగా నిలిచే కార్యాలయ సంస్కృతిని పెంపొందించుకోవడం చాలా ముఖ్యం అని సిపి రశ్మీ పెరుమాల్ తెలిపారు.

# దుర్గామాత సన్నిధిలో మహా అన్నదానం



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కేసిరెడ్డి పల్లి గ్రామంలో దుర్గామాత సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అన్నదాత ఇమ్మడి చైతన్య జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పరంధామ గౌడ్, వికాస్ గౌడ్, తిరుపతి, భాస్కర్ గౌడ్, బాలరాజు గౌడ్, యశ్వంత్, శ్రీకాంత్, అజయ్, ప్రసన్న, సృజన్, రాకేష్, వర్ధిని, రింకి, హారిక, రమ్య, హాన్సిక, భాను ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐని సత్కరించిన కాంగ్రెస్ శ్రేణులు



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** దేవరుప్పుల మండల పోలీస్ స్టేషన్ నుంచి పాలకుర్తి పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయిన దేవరుప్పుల ఎస్ఐ ఊర సృజన్ కుమార్‌ని మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐకి శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఎస్ఐని కలిసిన వారిలో మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు ప్రకాశ్, వార్డు సభ్యులు రమేష్, రమేస్, అశోక్, మహేష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారుల తొలగింపు

## అధికారుల తీరుపై పేదల ఆగ్రహం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ లోని టీబీ హాస్పిటల్ నుంచి భీమారం మీదుగా చింతగట్టు వరకు ఫుట్ పాతును ఆనుకొని బతుకు దెరువు కోసం వివిధ వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారు. వీధి వ్యాపారులపై మంగళవారం ఉదయం మున్సిపల్ అధికారులు ఒక్కసారిగా విరుచుకుపడి చిన్న చిన్న డబ్బాలు, వ్యాపారం నిర్వహించుకునేందుకు ఏర్పాటు చేసుకున్నా బండ్లను జెసిబితో నెట్టివేసి కుప్ప కూల్చారు. దీనితో అధికారుల తీరుపై చిరు వ్యాపారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.పండ్లు, కూరగాయలు, చిన్నపాటి టీ స్టాళ్లు, చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహించుకునే తమకు ఎలాంటి సమాచారం లేకుండా ఉదయమే అధికారులు జెసిబి తో కుప్పకూల్చారని కనీసం వస్తువులు తీసుకునే అవకాశం ఇయ్యాలి అని మొర పెట్టుకున్న వినలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా కాంప్లెక్స్ లు, అంతస్తుల మీద అంతస్తుల నిర్మించుకున్న బడా వ్యాపారులకు అధికారులు వత్తస్థ పలుకుతూ చిరు వ్యాపారులపై తమ ప్రతాపాన్ని చూపిస్తున్నారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

**ప్రజాపక్షం/హనుమకొండ :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు, ఆత్మీయ అనుబంధాలకు ప్రతీక అని టీజీఎన్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐఏఎస్ అన్నారు.సోమవారం హనుమకొండ నక్కల గుట్ట లోని ప్రధాన కార్యాలయంలో బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ వేడుకలకు సీఎండీ ముఖ్య అతిథిగా హాజరై మహిళా ఉద్యోగులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వానికి, సాంస్కృతిక వైభవానికి బతుకమ్మ పండుగ ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చిందన్నారు. తీరొక్క పూలతో ప్రకృతిని పూజించే విశిష్ట సంప్రదాయం తెలంగాణకే సొంతమని పేర్కొన్నారు. తొమ్మిది రోజుల పాటు మహిళలు భక్తిశ్రద్ధలతో గౌరీదేవిని ఆరాధిస్తూ, బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సంబురాలు జరుపుకోవడం మన సంస్కృతిలోని గొప్పతనాన్ని చాటుతుందన్నారు.చిన్నాపెద్దా తారతమ్యం లేకుండా మహిళలందరూ ఒకేచోట చేరి బతుకమ్మ



పాటలు పాడుతూ ఆనందంగా గడపడం సామాజిక ఐక్యతకు, సోదరీభావానికి నిదర్శనమన్నారు. ప్రకృతి ప్రసాదించిన రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పూజించడం పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను తెలియజేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో , డైరెక్టర్లు వి. తిరుపతి రెడ్డి, టి. మధుసూదన్, సి. ప్రభాకర్, చీఫ్ ఇంజనీర్లు తిరుమల్ రావు, అశోక్, వెంకటరమణ అన్నపూర్ణ, సీజీఎంలు చరణ్ దాస్, , వేణుబాబు, ఇంజనీరింగ్, అకౌంట్స్, పీ అండ్ జీ విభాగాల సిబ్బంది, ఆర్టిజన్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనాభా గణన రెండో దశను పకడ్బందీగా నిర్వహించాలి




**ప్రజాపక్షం/హనుమకొండ :** జనాభా గణన రెండో దశను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయి సిబ్బందికి సంబంధిత నిబంధనలు, ప్రశ్నావళి, సాంకేతిక అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి/హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సూచించారు.మంగళవారం గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ (జీడబ్ల్యూఎంసీ) ప్రధాన కార్యాలయంలో నగర పరిధి లోని ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు జనాభా గణన రెండో దశపై అక్టోబర్ 13, 14 తేదీల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై, అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ శిక్షణలో భాగంగా మొదటి దశలో చేపట్టిన హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ (హెచ్ఎల్ఓ) బ్లాకులను ఎన్యుమరేషన్ బ్లాకులుగా మార్చే విధానం, వెబ్ పోర్టల్ ద్వారా చేపట్టాల్సిన సాంకేతిక ప్రక్రియలు, ఎన్యుమరేషన్ బ్లాకుల కేటాయింపు, జనాభా గణనలో ఎవరూ మినహాయింపునకు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.ఈ కార్యక్రమంలో సెన్సస్ విభాగం హైదరాబాద్ నుండి సీహెచ్ సతీష్, జూనియర్ టెక్నికల్ సూపర్ వైజర్ ప్రశాంత్ పాల్గొని, వెబ్ పోర్టల్ వినియోగం, బ్లాకుల మార్పులు, జనాభా వివరాల నమోదు తదితర అంశాలపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఓ సత్యనారాయణ రెడ్డి, జీడబ్ల్యూఎంసీ అదనపు కమిషనర్ ఇసంపల్లి జోనా బల్దియా ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీంద్ర రెడేకర్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందించిన సర్పంచ్ బిల్ల యాదగిరి

**ప్రజాపక్షం/వేలేరు:** వేలేరు మండలకేంద్రానికి చెందిన బత్తిని సుజాత అనారోగ్య చికిత్స నిమిత్తం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండుగా స్టేషన్ ఘన్‌పూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి దృష్టికి తీసుకెల్లగా ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.1,03,000 మంజూరు చేయగా మంగళవారం గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో బాదిత కుటుంబానికి చెక్కును గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి అందించారు.ఈసంధర్భంగా సర్పంచ్ బిల్ల యాదగిరి మాట్లాడుతూ వేలేరు మండకేందకరానికి చెందిన బత్తిని సుజాత అనారోగ్యంతో బాధపడుతూ చికిత్సకోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని మాజీతె



లంగాణ ఉపముఖ్యమంత్రి స్టేషన్‌ఘన్‌పూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి దృష్టికి తీసుకెల్లగా స్పందించిన కడియం శ్రీహరి రూ,1,03,000 మంజూరు చేయగా మంగళవారం గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో చెక్కును అందించడం జరిగిందని తెలిపారు.

# గుండా మల్లేష్ ఆశయాలను కొనసాగిద్దాం



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో నిభారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె లక్ష్మ ణ్,బికే యంయు సీనియర్ నాయకులు మోతెలింగారెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ గౌరవ అధ్యక్షుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా మల్లేష్ ఆరో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.మంగళవారం మాజీ ఎమ్మెల్యే, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ గౌరవ అధ్యక్షుడు గుండా మల్లేష్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కర్రె లక్ష్మ ణ్, బికేఎంయు సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి మాట్లాడుతూ కార్మిక సంఘం జాతీయ గౌరవాధ్యక్షుడిగా వర్కింగ్ ప్రెసిడెంట్ గా రెండు దపాలుగా కామ్రేడ్ గుండా మల్లేష్ పనిచేయడం జరిగిందని ఆయన వ్యవసాయ కార్మిక సంఘంలో పనిచేయడమే కాకుండా వ్యవసాయ కార్మికుల సమస్యలపై గ్రామ గ్రామాల తిరిగి వ్యవసాయం సంఘం బలోపేతానికి పూర్తిస్థాయిలో కృషి చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి, షేక్ బాబు, భద్రయ్య, నాంపల్లి లక్ష్మ య్య తదితరులు పాల్గొన్నారు.

# ములుకనూరు సంఘాన్ని సందర్శించిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్



**ప్రజా పక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తౌటం రోహిత్ మంగళవారం ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సంఘాన్ని సందర్శించారు.సంఘ జనరల్ మేనేజర్ ఎం. రాంరెడ్డి సంఘ కార్యకలాపాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు ఆదిరెడ్డి, భీమదేవరపల్లి మండల వ్యవసాయ అధికారి పద్మ, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు కమలహాసన్, సంతోష్, సంఘ వ్యవసాయ అధికారులు సంగ శ్రీనివాస్, ముచ్చ అచ్యుత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ బాంబే టెక్ ఫెస్ట్‌లో ఘనవిజయం సాధించిన గురుకుల్ ది స్కూల్ విద్యార్థులు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఐఐటీ బాంబే టెక్ ఫెస్ట్ 2026 లో గురుకుల్ ది స్కూల్, బాలసముద్రం, హన్మకొండ విద్యార్థులు ఘన విజయం సాధించారు. ఐఐటీ బాంబే టెక్ ఫెస్ట్ 2026 వారు అక్టోబర్ 11న హైదరాబాద్ జేఎన్టీయూ జోనల్స్ లో నిర్వహించిన రోబోటిక్స్ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మొదటి స్థానము స్పార్క్ ఎక్స్ లో శ్రీ ప్రవస్థి , అయాన్స్, ఆద్య,చరిత, శ్రీ అవంతిక, రెండవ స్థానములో జీరో కోడ్ లో చరణ్ తేజ్ ఘనవిజయం సాధించి ఐఐటి బాంబే లేవల్స్ కి ఎంపికయ్యారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, రోబోకాలం టెక్నాలజీ వ్యవస్థాపకుడు మహమ్మద్ సాజిద్ హర్షం వ్యక్తం చేశారు.

# బొగ్గు కార్మికుల కుటుంబానికి అండగా నిలిచిన సర్పంచ్ అశోక్

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని శాలపల్లి గ్రామశివారులో బొగ్గు కట్టె బోగ్గులో కార్మికులుగా పనిచేస్తున్న సుబ్బారాయుడు నారాయణమ్మల కుటుంబానికి శాలపల్లి గ్రామసర్పంచ్ కూరపాటి అశోక్ మంగళవారం నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు.వారి కుటుంబానికి అండగా నిలువాలనే ఉద్దేశంతో బియ్యం,కూరగాయలు,దుస్తులతోపాటు ఇతర నిత్యావసర సరుకుల అందజేశారు ఈసంధర్భంగా సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ అవసరంలో ఉన్న కుటుంబాలకు సహాయం అందించడం సామాజిక బాధ్యత బాధ్యత అని పేర్కొన్నారు.సమాజంలోని ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత సహకారం అందించాలని సూచించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎర్రగొల్ల రమేష్,వార్డు సభ్యుడు దేవరాజుల వెంకటేష్,గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి మండల కొమురయ్య,పాతరబోయిన సతీష్,కూరపాటి రమేష్,ఆజ్మీర భద్రు,ఆజ్మీర శంకర్,భూక్య చంద్రు,ఆజ్మీర రమేష్,కనుకం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిఐ,ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ మండల నాయకులు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** ఇటీవల నూతనంగా బాధ్య తలు చేపట్టిన జనగామ రూరల్ సిఐ వేణు అదే విధంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన మోదుగు భరత్ ను మంగళవారం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులంతా కలిసి మండల కేంద్రం లోని స్థానిక పోలీస్ కార్యాలయాల్లో రూరల్ సీఐ, ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి కందుకూరు మల్లేష్, నాయ కులు తుడి రేణుబాబు, సాదం అశోక్, కంబాల వెంకన్న, వారాల రాజు, పోరెడ్డి రాఘవరెడ్డి పాల్గొన్నారు.

## ఎస్‌సి కాలనీలో సెంట్రల్ లైటింగ్ ప్రారంభం

**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండలం సుబ్బక్కపల్లి గ్రామంలోని ఎస్‌సి కాలనీలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి ప్రారంభించారు. భూపాలపల్లి ఎంఎల్‌ఎ గండ్ర సత్యనారాయణరావు సహకారంతో, చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి కిరణ్‌రావు ఆధ్వర్యంలో ఈ లైటింగ్ ఏర్పాటు చేశారు. విద్యుత్ దీపాలు వెలగడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాచమల్ల సంపత్, గ్రామ శాఖ అధ్యక్షుడు తోట మొండయ్య, ప్రధాన కార్యదర్శి రాచమల్ల రవీందర్, ఉపాధ్యక్షుడు సముద్రాల తిరుపతి, రమణకుమార్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గాంధీనగర్‌లో ఘనంగా బతుకమ్మ పండగ ఏర్పాట్లు

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని గాంధీనగర్ గ్రామంలో బతుకమ్మ ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్, కార్యదర్శి షఫీ ఆధ్వర్యంలో పల్లె ప్రకృతి వనం ప్రాంగణంలో భూమిని చదును చేస్తున్నారు. సద్దుల బతుకమ్మ దసరా పండగను పురస్కరించుకొని గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ముందస్తు సద్దుల బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీఅన్నపూర్ణాదేవి అలంకరణలో చండిక అమ్మవారు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** శ్రీసోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం మూడవ రోజు శ్రీఅన్నపూర్ణ దేవి అలంకరణలో చండి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చకులు అమ్మవారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన, చండి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మి ప్రసన్న, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో ఈతకల్లు..గౌడన్నల మార్కెటింగ్ భలే గురూ!



**ప్రజాపక్షం/నెక్కొండ:** ప్రకృతి ప్రసాదించిన ఈతకల్లుకు ఇప్పుడు సోషల్ మీడియా ప్రచారం తోడైంది. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో ఈతకల్లు విక్రయించే గౌడన్నలు వాట్సాప్ గ్రూపులను ప్రచార వేదికలుగా మార్చుకుంటున్నారు. ప్రకృతి సహజ సిద్ధమైన సురాపానకం..ఈతకల్లు నెక్కొండ చెరువు కట్ట వద్ద లభించును అంటూ ఫోన్ నంబర్లతో సహా పోస్టులు పెడుతూ వినియోగదారులను ఆకర్షిస్తున్నారు. గతంలో కల్లు కావాలంటే చెట్టు దగ్గరకో, కల్లు దుకాణం దగ్గరకో వెళ్ళాల్సి వచ్చేది. ఇప్పుడు మాత్రం చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే చాలు..ఏ సమయంలో ఎక్కడ ఈతకల్లు దొరుకుతుందో గ్రూపుల్లోనే సమాచారం! సంప్రదాయ వృత్తికి ఆధునిక ప్రచారాన్ని జోడిస్తూ గౌడన్నలు తమదైన శైలిలో మార్కెటింగ్ చేస్తుండడంపై నెటిజన్ల ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. కల్లు చెట్టుపై నుండి దిగుతుంటే..ప్రచారం మాత్రం వాట్సాప్ గ్రూపుల్లో ఎగబాకుతోంది!

## సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ తొలి శాసనసభాపతి, బీఆర్‌ఎస్ వ్యవస్థాపక సభ్యుడు, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు, అభిమానులు వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకల్లో భాగంగా పట్టణంలోని మంజూర్‌నగర్ క్యాంపు కార్యాలయం నుంచి గణేష్ చౌక్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొని సిరికొండ మధుసూదనాచారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు.

**చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ**

ఎండలో రహదారుల వెంట, వీధుల్లో చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న చిరు వ్యాపారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారికి గొడుగులను పంపిణీ చేశారు. ఎండ తీవ్రత నుంచి కొంత ఉపశమనం కలిగించడంతో పాటు, చిరు వ్యాపారులకు ఉపయోగపడేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. జన్మదిన వేడుకలను సామాజిక సేవా కార్యక్రమాలతో నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ బండారి సంపూర్ణ రవి, బీఆర్‌ఎస్ నాయకులు రాజేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సిరికొండ మధుసూదనాచారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ



**ప్రజాపక్షం/చిట్యాల:** తెలంగాణ తొలి శాసనసభాపతి ఎంఎల్‌సి శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు మంగళవారం చిట్యాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో మధుసూదనాచారి జన్మదిన వేడుకలు నిర్వహించిన అనంతరం టిఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకులు చింతల రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిట్యాల మండల కేంద్రం చౌరస్తాలో కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదనాచారికి శుభాకాంక్షలు నిండు నూరేళ్ల ఉన్నత పదవులతో ఎదుగుతూ జీవించాలని ప్రార్థిస్తూ టపాసులు పేల్చి నినాదాలు చేశారు. అనంతరం స్థానిక ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ ముదిరాజ్‌తో పాటు మండల యూత్ కమిటీ మాజీ అధ్యక్షుడు జన్నె యుగంధర్‌లు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా ఏర్పాటు కేవలం సిరికొండ మధుసూదనాచారితో మాత్రమే సాధ్యమైందన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కేంద్రానికి చేస్తూ ఎనిమిది కిలోమీటర్ల పాటు సెంటర్ లైటింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని వారు తెలిపారు. చిట్యాలలో 50 పడకల ఆసుపత్రి జిల్లా కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి ఆయన కృషి మూలంగానే వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు కన్నెబోయిన అశోక్, కొత్త శ్రీను, జెంబుల చంద్రమౌళి, సంగ రాజేందర్, ఆర్‌ఎంపి భాస్కర్, నేరెళ్ల ఓదెలు, మండల రాజేష్, బండి తిరుపతి, గుర్రం విజేందర్, కోడెల రాజమల్లు, గుర్రం సుజిత్, రాజు నాయక్, మల్లయ్య, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**ప్రజాపక్షం/ములుగు:** ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం బతుకమ్మ పండగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటిండెంట్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆసుపత్రి సిబ్బందితో కలిసి బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మంత్రి సీతక్క ఆదేశాలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆసియా రియాజ్ మీర్జా, ములుగు మండలం కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పిట్టల రాధిక, కౌన్సిలర్లు నల్లెల స్వాతి, ఆలోత్ పద్మ, గుగ్గిళ్ల దివ్య, గుంటోజు పావని, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పశుగ్రాస కొరత రాకుండా ముందస్తు చర్యలు

**ప్రజాపక్షం/ములుగు:** ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి పశుగ్రాస కొరత ఏర్పడే పరిస్థితులను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా నీటి వసతి ఉన్న చెరువులు, కుంటల శిఖం భూముల్లో పశుగ్రాసం సాగు చేయాలని నిర్ణయించింది. ఈ కార్యక్రమాన్నియుద్ధ ప్రాతిపదికన చేపట్టి 45 రోజుల్లో పశుగ్రాసాన్ని అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించింది. పంచాయతీ రాజ్, గ్రామాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిశోర్ అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. ఒక్కో ప్రాంతంలో ఐదు నుండి పది ఎకరాల విస్తీర్ణంలో పశుగ్రాసం సాగు చేసేందుకు అనువైన భూములను గుర్తించే బాధ్యతను నీటిపారుదల శాఖకు అప్పగించారు. ఉపాధిహామీ పథకం నిధులతో సాగు పనులు చేపట్టనుండగా, అవసరమైన సిఎస్‌హెచ్ 24 ఎంఎఫ్ రకం విత్తనాలను పశుసంవర్ధకశాఖ ఉచితంగా అందించనుంది. పశుగ్రాస సాగు, పంట సంరక్షణ, నీటి నిర్వహణ బాధ్యతలను స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని నిర్ణయించారు. పశువులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాల్లో నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు. వివిధ శాఖల సమన్వయంతో పనులను వేగవంతం చేసి, పశుసంపదను కాపాడడంతో పాటు పాడి రైతులకు మేత కొరత లేకుండా చూడాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## జనగామలో నేడు ఎఫ్‌ఎస్‌ఎస్‌ఎఐ లైసెన్స్ మేళా

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ఆహార వ్యాపార నిర్వాహకుల కోసం అక్టోబర్ 14న జనగామ కలెక్టరేట్‌లోని ఐడీఓసీ, జీ2 గదిలో ఎఫ్‌ఎస్‌ఎస్‌ఎఐ లైసెన్స్, రిజిస్ట్రేషన్ మేళా నిర్వహించనున్నట్లు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సీహెచ్ వినీల్ కుమార్ తెలిపారు. ఉదయం 11 నుంచి సాయంత్రం గంటల వరకు జరిగే మేళాలో కొత్త లైసెన్స్‌లు, రిజిస్ట్రేషన్లు పొందడంతోపాటు రెన్యువల్ చేసుకోవచ్చని సూచించారు. వివరాలకు 73063 35795, 99858 20544 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## ఎంఎల్‌ఎస్ పాయింట్ల ద్వారానే రేషన్ బియ్యం సరఫరా



**ప్రజాపక్షం/జనగామ:** ఎంఎల్‌ఎస్ పాయింట్ల ద్వారానే రేషన్ బియ్యం సరఫరా చేయిస్తామని తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ జనరల్ మేనేజర్ సాయి అరుణ్‌కుమార్ హామీ ఇచ్చినట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు తెలిపారు. గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న 57 మంది సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల ఉపాధిని పరిరక్షించాలని కోరుతూ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సిఐటియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి వంగూరి రాములు, జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు నేతృత్వంలో మంగళవారం జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌ను కలిశారు. జనగామ, స్టేషన్‌ఘనపూర్, కొడకండ్ల ఎంఎల్‌ఎస్ పాయింట్ల ద్వారా రేషన్ బియ్యం సరఫరా చేస్తే 57 మంది కార్మికుల ఉపాధికి నష్టం లేకుండా ఉంటుందని వివరించినట్లు తెలిపారు. పౌరసరఫరాల శాఖ జనరల్ మేనేజర్ సాయి అరుణ్‌కుమార్ ఎంఎల్‌ఎస్ పాయింట్ల ద్వారానే బియ్యం సరఫరా చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. జనరల్ మేనేజర్‌ను కలిసిన వారిలో సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ ప్రతినిధులు బోర్లెలి సోమయ్య, పిట్టల తిరుపతి, బెల్లకూరి చెన్నయ్య, ఎదునూరి బిక్షపతి, ఎల్లంల వెంకన్న పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ స్థలాలు ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలో ఎలా ఉంటాయి?

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల అధీనంలో ఎలా ఉంటాయని బీజేపీ రాష్ట్ర నాయకుడు పాకనాటి దామోదర్ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం పాలకుర్తిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుర్తూరు గ్రామంలో ఆకేరు వాగు పక్కన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు భూములున్నాయని ఆరోపించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల స్థలాలు, ఆస్తుల వివరాలపై బహిరంగ చర్చకు సిద్ధమని తెలిపారు. శ్రీనిధిలో జరిగినట్టు ఆరోపిస్తున్న అక్రమాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని విమర్శించారు. ఈ సమావేశంలో నాయకులు రవి కుమార్, మహేందర్, రవి, శ్రీకాంత్, సోమేశ్వర్, సంతోష్, వెంకన్న, సునీల్, సమ్మయ్య, శంకర్ నాయక్, కృపాకర్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి అండగా సర్పంచ్

**ప్రజాపక్షం/కాటారం:** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆర్థిక ఇబ్బందులెదుర్కొంటున్న శంకరాంపల్లి గ్రామ వార్డు సభ్యుడు వేల్పుల రాజమల్లు కుటుంబానికి గ్రామ సర్పంచ్ అజ్మీరా కిషన్ నాయక్ అండగా నిలిచారు.మంగళవారం బాధిత కుటుంబానికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు 15 వేల రూపాయల నిత్యావసర సరుకులు,బియ్యం అందించారు.ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో వేల్పుల రాజమల్లు ఆయన భార్య తీవ్రంగా గాయపడ్డారు.దీంతో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులెదుర్కొంటోంది.ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ కిషన్ నాయక్ స్పందించి ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర సరుకులు అందించారు.ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సేవలందిస్తున్న తోటి ప్రజాప్రతినిధి కుటుంబం ప్రమాదం కారణంగా ఇబ్బందులు ఎదుర్కోవడం బాధాకరమని అన్నారు.రాజమల్లు ఆయన భార్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.పద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు రాజోలు విద్యార్థి

**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** ఈనెల 16 17 వ తేదీలలో వరంగల్‌లో సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే అండర్ 13 రాష్ట్రస్థాయి పోటీలకు రాజోలు మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రాజోలు ఉన్నత పాఠశాల విద్యార్థి బి అంకిత్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి దామోదర్ రెడ్డి ఫిజికల్ డైరెక్టర్ పి కాశీనాథ్ తెలిపారు. పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న అంకిత్ అండ్ 13 రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం డి.మోహన్ కె. బీకు, వి.రాజేశ్వరి,ఎన్.వసంత, ఎం. కిషన్,కె.భవాని, ఆర్.సతీష్,ఆర్.కిరణ్,ఎం.నరేష్,వి. రజనీరాణి, ఆర్. రాము,ప్రభాకర్,శ్రీదేవి,ఏ ఏ పీ సి చైర్మన్ ఈశ్వరిలు అభినందనలు తెలిపారు.

## సెమీకండక్టర్ పరిశోధనలో ఐఐటి హైదరాబాద్ కీలక ముందడుగు

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** విద్యా, పరిశోధన రంగాల్లో అంతర్జాతీయ సహకారాన్ని విస్తరించే దిశగా ఐఐటి హైదరాబాద్ మరో కీలక ముందడుగు వేసింది. జపాన్‌లోని మియే విశ్వవిద్యాలయంతో విద్యార్థులు ,అద్యాపకుల మార్పిడి సంయుక్త పరిశోధనలకు సంబంధించిన అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. సెప్టెంబర్ 15 న ఐఐటి హైదరాబాద్‌లో ఈ ఓప్పందాలపై సంతకాలు జరిగాయి. ముఖ్యంగా సెమీకండక్టర్లు ,డిజిటల్ సాంకేతికతల అభివృద్ధి పై రెండు సంస్థలు ప్రత్యేక దృష్టి సారించనున్నాయి. ఒప్పందాల ప్రకారం అద్యాపకులు, సిబ్బంది మార్పిడి సంయుక్త పరిశోదనలు,విద్యాసదస్సులు, ఉపన్యాసాలు నిర్వహించనున్నారు. విద్యార్థులకు ఒకటి నుంచి రెండు సెమిస్టర్ల వరకు పరస్పర మార్పిడి అవకాశాలు కల్పించనున్నారు. జపాన్‌లోని మియే ప్రాంతం సెమీకండక్టర్ పరిశ్రమకు ప్రధాన కేంద్రంగా గుర్తింపు పొందింది. అక్కడి పరశ్రమలతో అనుసందానం ద్వారా విద్యార్థులకు పరిశోదన ,సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకునే అవకాశాలు, లబించనున్నాయి. మియే విశ్వవిద్యాలయం ప్రోఫెసర్ హిడెటో మియాకే మాట్లాడుతూ ఈ బాగస్వామ్యం యువ పరిశోదలకు కొత్త అవకాశాలు కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐఐటి హైదారాబాద్ డైరెక్టర్ ప్రోపెసర్ బి.ఎస్ మూర్తి మాట్లాడుతూ భారత్ ,జపాన్, మద్య సాంకేతిక సంబందాలు మరింత బలోపేతమవుతాయని పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన మానవ వనరులను అభివృద్ది చేయడమే లక్ష్యమన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలకు ఈ ఒప్పందాలు దోహదపడతాయని వివరించారు. సెమీకండక్టర్ రంగంలో నూతన అవిష్కరణలకు రెండు సంస్థల నైపుణ్యాన్ని వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోఫెసర్లు తరుణ్ ,కె.పాండా ,చంద్రశేఖర్, మురపాక ,శివ్ గోవింద్ సింగ్, జపాన్, పరిశ్రమ ప్రతినిధి తకుయా, నిషేమురా పాల్గొన్నారు.

## గురువందనం అవార్డుకు నరేశ్‌రెడ్డి ఎంపిక అభినందనీయం

**ప్రజాక్షం, తొర్రూరు :** గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న పట్టణ కేంద్రంలోని అభ్యాస్ స్కూల్ కరస్పాండెంట్ కేతిరెడ్డి నరేశ్‌రెడ్డి గురువందనం అవార్డుకు ఎంపిక కావడం అభినందనీయమని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో జీ తెలుగు న్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎడ్యుకేషన్ కాంక్లేవ్, టీచర్స్ అవార్డు గురు వందనం 2026 కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, కేశవరావు, ఇతర నాయకులతో కలిసి ఝాన్సీరాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభ్యాస్ స్కూల్ కరస్పాండెంట్ కేతిరెడ్డి నరేశ్‌రెడ్డికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మాల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, మాజీ మంత్రి మంత్రి హరీశ్‌రావు, సీనియర్ నాయకులు కేశవరావు, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రముఖులు, టీచర్స్ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, విశ్రాంత ఉన్నతాధికారులు అవార్డును అందించి సన్మానించారు. ఈ




సందర్భంగా ఝాన్సీరాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు పట్టణ కేంద్రంలోని అభ్యాస్ స్కూల్ ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కృషి చేస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విద్యా సంస్థలను ప్రోత్సహించడం ఎంతో ముఖ్యమన్నారు. అభ్యాస్ స్కూల్ ఈ అవార్డుకు ఎంపిక కావడం తొర్రూరు ప్రాంతానికి గర్వకారణమన్నారు. పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## సింగరేణి హామీలు ఏమయ్యాయి?



**ప్రజాపక్షం/గణపురం:** ఓసి..3 ప్రారంభ సమయంలో పరిసర గ్రామాలను దత్తత తీసుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని సింగరేణి యాజమాన్యం ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బొగ్గు తవ్వకాలతో దుమ్ము, దూళి, బాంబుల మోతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా తమ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం పరశురాంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఓసి..3 నుండి మట్టి తరలిస్తున్న లారీలను సర్పంచ్ ఉడుత సాంబయ్య యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు అడ్డుకున్నారు. ఓసి 3 ఏర్పాటు సమయంలో గ్రామాభివృద్ధిని, ఓసి 3 కార్యకలాపాలతో దుమ్ము, దూళి సమస్య పెరగడంతో పాటు పేలుళ్ల ధాటికి కొన్ని ఇళ్లకు పగుళ్లు వచ్చాయని గ్రామస్తులు చెబుతున్నారు. భయాందోళనల మధ్య జీవిస్తున్నా అధికారులు స్పందించడం లేదని విమర్శిస్తున్నారు. గ్రామాల అభివృద్ధి కోసం అధికారులను పలుమార్లు కలిసినా ఒకరి నుండి మరొకరి వద్దకు పంపుతూ కాలయాపన చేస్తున్నారని సర్పంచ్‌లు ఆరోపిస్తున్నారు.

**త్వరలో సర్పంచ్‌లతో కమిటీ**

సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చేందుకు గొల్లపల్లి, బస్వరాజుపల్లి, పరశురాంపల్లి, నగరంపల్లి, కొండాపూర్, గుర్రంపేట, వెంకటేశ్వర్లపల్లి తదితర గ్రామాల సర్పంచ్‌లతో త్వరలో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు ఉడుత సాంబయ్య యాదవ్ తెలిపారు. జనవరి నుండి గ్రామాల అభివృద్ధి కోసం ఉన్నతాధికారులను కలుస్తున్నా ఫలితం లేదన్నారు. కమిటీ ఏర్పాటు అనంతరం సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేపడతామని వెల్లడించారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రభావిత గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించి ప్రజలను ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## రైతులకు 24గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి

### మాజీ ఎంఎల్‌ఏ గండ్ర వెంకటరమణారెడ్డి

### విద్యుత్ కోతలపై చెల్పూర్‌లో బిఆర్‌ఎస్ ఆందోళన

**ప్రజాపక్షం/గణపురం:** రైతులకు 24గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎంఎల్‌ఏ గండ్ర వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్‌ఎస నాయకులు, రైతులు మంగళవారం చెల్పూర్‌లో ఆందోళన నిర్వహించారు. పరకాల..భూపాలపల్లి ప్రధాన రహదారిపై బైఠాయించి విద్యుత్ కోతలను నిరసించారు. ఈ సందర్భంగా గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కెసిఆర్ రైతులకు 24గంటల ఉచిత విద్యుత్‌తో పాటు రైతుబంధు పథకం ద్వారా అండగా నిలిచారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం హామీల అమలులో విఫలమైయ్యిందని విమర్శించారు. కనీసం ఎనిమిది గంటల విద్యుత్ కూడా సక్రమంగా అందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. చెల్పూర్‌లో ప్రధాన రహదారిపై నిర్వహించిన ధర్నాతో సుమారు ఐదు నుండి ఆరు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీనితో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆందోళనలో బిఆర్‌ఎస్ నాయకులు, రైతులు సంఘాల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎన్‌హెచ్‌ఎం జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు వైద్య సేవలందించిన సిబ్బంది సేవలను ప్రభుత్వం గుర్తించి, వారికి తగిన గౌరవం కల్పించాలని కోరారు. ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మె చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా, వారితో చర్చలు జరిపి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్) తరఫున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కొన్ని సమస్యలు పరిష్కారమై ఉండవచ్చని, మరికొన్ని పెండింగ్‌లో ఉండిపోయి ఉండవచ్చని అన్నారు. గతంలో పరిష్కారం కాని సమస్యలను ప్రస్తుత ప్రభుత్వం బాధ్యతగా తీసుకుని పరిష్కరించాలని సూచించారు. గత ప్రభుత్వంపై నెపం నెట్టి ప్రస్తుత సమస్యల నుంచి తప్పించుకోవడం సరైన విధానం కాదని హితవు పలికారు. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.




వేతనాల్లో ఉన్న వ్యత్యాసాలను పరిశీలించి సమాన న్యాయం కల్పించాలని, ఉద్యోగుల సమస్యలను సమగ్రంగా సమీక్షించి అర్హులైన ఉద్యోగుల క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రజారోగ్య పరిరక్షణలో నిరంతరం సేవలందిస్తున్న వైద్య సిబ్బంది సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, వారి డిమాండ్లను నెరవేర్చి న్యాయం చేయాలని గండ్ర వెంకట రమణారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల ఎన్ హెచ్ ఎం సంఘం జిల్లా జె ఏసీ అధ్యక్షుడు బడితేల రమేష్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అటవీశాఖలో ఆణిముత్యం..!



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** మహబూబాబాద్ అటవీశాఖ నుంచి సివిల్ సర్వీస్ స్పోర్ట్స్‌లో ఆణిముత్యంలా రాణిస్తున్నాడు లావుడ్యా రవీందర్. కృషి పట్టుదల ఆయన సొంతం. గుండు విసిరాడంటే పతకం రావల్సిందే. జిల్లాలోని తాళ్ళపూసపల్లి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్(ఎఫ్ఆర్ఓ)గా పనిచేస్తున్న రవీందర్ ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి సివిల్ సర్వీసెస్ ఎంప్లాయిస్ స్పోర్ట్ మీట్‌లో షాట్‌పుట్ విభాగంలో తెలంగాణ రాష్ట్రం నుంచి బంగారుపతకం సాధించి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. రవీందర్ నిత్యం తన భుజ బలం పెరిగేలా ప్రాక్టీస్ చేస్తూ జాతీయస్థాయిలో కూడా బంగారు పతకం సాధించాలనే పట్టుదలలో కృషిచేస్తున్నారు. త్వరలో డెహరాడూన్‌లో జరగబోయే ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ జాతీయస్థాయి స్పోర్ట్స్ మీట్‌లో ఆయన పాల్గొంటున్నారు. రవీందర్ జాతీయస్థాయికి ఎంపిక కావడం పట్ల మహబూబాబాద్ అటవీశాఖ ఉద్యోగుల నుంచి భినందనలు వెల్లువెత్తుతున్నాయి.

**జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్ సాధిస్తా: రవీందర్**

త్వరలో డెహరాడూన్‌లో జరిగే జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ స్పోర్ట్స్ మీట్‌లో గోల్డ్‌మెడల్ సాధిస్తానని రవీందర్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. చిన్నతనం నుంచి త్రోస్ అంటే మక్కువతో ప్రాక్టీస్ చేస్తూనే ఉన్నానని, గతంలోనూ సివిల్ సర్వీసెస్ క్రీడల్లో పతకాలు సాధించానని, ఈ సారి జాతీయస్తాయిలో బంగారుపతకం సాధించే లక్ష్యంతో కృషి చేస్తున్నట్లు రవీందర్ తెలిపారు.

## అన్నాసాగర్ సబ్ స్టేషన్ వద్ద రైతుల భారీ ధర్నా



**ప్రజాపక్షం/సంగారెడ్డి/ జోగిపేట:** వ్యవసాయానికి సరిపడా నాణ్యమైన కరెంట్ ఇవ్వడం చేతకాని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ డిమాండ్ చేశారు. అందోల్ మండలం అన్నాసాగర్ సబ్ స్టేషన్ ఎదుట మండలంలోని వివిధ గ్రామాల రైతులు చేపట్టిన బారీ నిరసన ధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

**నీటిని సముద్రం పాలు చేసి విద్యుత్‌ను అంధకారం చేశారు**

ఈ సందర్బంగా క్రాంతి కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక అసమర్థ విదానాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో తీవ్రమైన ఎల్‌నినో ప్రభావం వర్షభావ పరిస్థితులు రాబోతున్నాయని ముందే హెచ్చరికలు ఉన్నప్పటికి ప్రభుత్వం పూర్తిగా పెడచెవిన పెట్టిందని ముందు చూపు లేకుండా కృష్ణా ,గోదావరి నదుల జలాలను ఓడిసి పట్టకుండా సముద్రం పాలు చేశారని ఆరోపించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో 24 గంటల పాటు నిరంతరంగా వచ్చిన నాణ్యమైన విద్యుత్ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిలిపివేశారని గతంలో యూనిట్ రూ. 4 చొప్పున విద్యుత్ కొనుగోలు చేసే అవకాశాలున్న వదులుకొని ఇప్పుడు బహిరంగా మార్కెట్లో రూ. 15 పెట్టి కొనేందుకు ప్రయత్నించడం వీరి అవినీతి అసమర్థ పాలనకు నిదర్శనం అని ఆయన అన్నారు.

**సింగూరు ప్రాజెక్టును ఖాళీ చేయించిన ఘనత మంత్రి దామోదర్‌దే**

స్థానిక మంత్రి దామోదర్ రాజనర్సింహా వైఖరి ని క్రాంతి కిరణ్ తీవ్రంగా తప్పుబట్టారు. ప్రాజెక్టులో నీళ్లు నిల్వ ఉంచకుండా ఖాళీ చేయించి నేడు అందోళ్ నియోజకవర్గ రైతాంగాన్ని సాగునీరు, తాగునీటికి తండ్లాడేలా చేసిన పాపం ముమ్మాటికి మంత్రి దామోదరదేనని నిప్పులు చెరిగారు. ఎండిన పంట పొలాలను మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించాలని, నష్టపోయిన రైతులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని క్రాంతి కిరణ్ డిమాండ్ చేశారు.

**కౌలు ఎట్లా కట్టాలంటూ కౌలు రైతుల కన్నీళ్లు .. అదికారులను నిలదీసిన అన్నదాతలు :** ఈ ధర్నాలో రైతులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ప్రభుత్వ తీరును ఎండగట్టారు. లో వోల్టేజ్ కారణంగా మోటార్లు, నడవక పంటలు కళ్లముందే ఎండిపోతున్నాయని అన్నదాతలు ఏకరుపు పట్టారు. ఎకరానికి వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేస్తే పైర్లు ఎండిపోతుంటే ఇప్పుడు భూ యజమానులకు కౌలు ఏలా చెల్లించాలని కౌలు రైతులు గుండెలు బాదుకున్నారు. కాంగ్రెస్ పాలన వద్దంటూ నినాదాలు చేస్తూ రోడ్డుకు అడ్డంగా కూర్చున్నారు. మండల పార్టీ అద్యక్షుడు లక్ష్మి కాంత్ రెడ్డి అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి, నారాయణ, లింగాగౌడ్, లతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు ,మాజీ సర్పంచులు ,రైతు నాయకులు ,అందోల్ మండల రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐలమ్మ విగ్రహ ధ్వంసం హేయమైన చర్య

ప్రజాపక్షం/బెజ్జంకి:తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ధ్వంసం చేయడం హేయమైన చర్య అని రజక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దీటి రాజు మంగళ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మెదక్ పట్టణంలోని ఆటో నగర్‌లో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండి స్తున్నామని తెలిపారు.ఘటనకు పాల్పడిన వ్యక్తులను వెంటనే గుర్తించి వారిపై చట్టపర మైన కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సత్వర చర్యలు చేపట్టాలని పోలీసులను కోరారు.

# విద్యుత్ షాక్‌తో రైతుకు తీవ్ర గాయాలు



ప్రజాపక్షం/నిజాంపేట్: నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామానికి చెందిన రైతు ఉడేపు నర్సింలు వ్యవసాయ బోరు వద్ద విద్యుత్ వైర్లను సరి చేస్తుండగా కరెంట్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడి నుండి గాంధీకి తరలించారు. పొలాల వద్ద స్తంభాలపై విద్యుత్ అధికారులు సమయానుకూలంగా స్పందించకపోవడంతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని రైతులు వాపోతున్నారు.

# శ్రీ అన్నపూర్ణాదేవిగా శ్రీ విద్యాదరి దివ్య దర్శనం

ప్రజాపక్షం/గజ్వేల్:ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్ర శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దివ్యదర్శన భాగ్యం కల్పించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు శ్రీ విద్యాధరి అమ్మవారికి విశేషాభిషేకం, గణపతి పూజ, సుప్రభాతం, గిరి ప్రదక్షిణం, అలంకారం, పంచ హారతులు, చతుష్షష్ఠి పచార పూజ, రాజోపచార పూజలు, చండీ హోమం తదితర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధాంతి చంద్రశేఖర శర్మ మాట్లాడుతూ, కరువు కాటకాదులు నెలకొన్న నేపథ్యంలో పరమ శివుని సంతృప్తి పరచేందుకు పార్వతీదేవి శ్రీ అన్నపూర్ణగా అవతరించి మానవాళి ఆకలి తీర్చినట్లు పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

# ఏటిఎం చోరీల కట్టడికి పటిష్ఠ చర్యలు

సెన్సార్లు, అలారం వ్యవస్థల పనితీరుపై ఆరా
మెదక్ జిల్లా ఎస్పి డి. వి శ్రీనివాస రావు




ప్రజాపక్షం / మెదక్ : ఏటీఎం కేంద్రాల్లో గ్యాస్ కట్టర్లతో చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాల కదలికల నేపథ్యంలో ఏటీఎంల భద్రతను మరింత పటిష్ఠం చేయాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ బ్యాంకుల మేనేజర్లు, సాంకేతిక సిబ్బందితో ఏటీఎం భద్రతపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏటీఎం చోరీలు జరగడానికి గల కారణాలు, భద్రతాపరమైన లోపాలు, వాటి నివారణకు పోలీస్ శాఖ, బ్యాంకులు సమన్వయంతో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. గ్యాస్ కట్టర్లతో ఏటీఎంలను ధ్వంసం చేసి నగదు చోరీ చేస్తున్న సమయంలో సెన్సార్లు, అలారం వ్యవస్థలు ఎందుకు అప్రమత్తం చేయడం లేదని బ్యాంకుల సాంకేతిక సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. సాంకేతిక లోపాలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఏటీఎం కేంద్రాల్లో సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని, ఆధునిక సెన్సార్లు, అలారం వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. భద్రతా పరికరాల పనితీరును ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా ఉంచాలని తెలిపారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయడంతో పాటు, ఏటీఎంల వద్ద అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని బ్యాంకు అధికారులకు సూచించారు.ఏటీఎం చోరీల నివారణకు పోలీస్ శాఖ, బ్యాంకు యాజమాన్యాలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల నగదు భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్, డియస్పి లు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సీఐ రాజశేఖర్ రెడ్డి, బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

# పత్యామ్నాయ పంటల సాగుపై ప్రత్యేక కార్యాచరణ

అధికారులను ఆదేశించిన కలెక్టర్ ప్రతిమా సింగ్




ప్రజాపక్షం / మెదక్ : ఎల్‌నినో ప్రభావం, తక్కువ వర్షపాతం, భవిష్యత్తులో నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. రైతులు వరి సాగుపైనే ఆధారపడకుండా కంది, పెసర, మినుములు, శనగ, వేరుశనగ, సోయాబీన్, జొన్న, సజ్జ వంటి తక్కువ నీటితో పండే పంటల సాగు వైపు మళ్లేలా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాల డిమాండ్‌ను గ్రామాలు, మండలాల వారీగా సేకరించి, సబ్సిడీ వివరాలతో ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. రాబోయే రెండు రోజుల్లో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ రైతులకు సూచనలు అందించాలని తెలిపారు. అలాగే వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుని సమ్మర్ యాక్షన్ ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, వ్యవసాయ, ఉద్యానవన, విద్యుత్, మున్సిపల్ కమిషనర్, జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ, నీటిపారుదల డివిజన్ ఈఈలు జిల్లా పంచాయతీ డి ఎల్ పి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలతో పంటకు నీటి తిప్పలు...జనరేటర్‌తో సాగునీరు

ఇందనఖర్చుతో రైతుకు ఆదనపు భారం



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: విద్యుత్ సరఫరాలో అంతరాయం కారణంగా చేతికందిన పంటలు ఎండిపోకుండా రైతులు ప్రత్యామ్నాయ మార్గాలను ఆశ్రయిస్తున్నారు. సాగు నీటి కోసం విద్యుత్ సరఫరాపై ఆధారపడే రైతులు సరైన సమయంలో నీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో జగదేవ్‌పూర్ మండలంలో కొందరు రైతులు జనరేటర్లను ఏర్పాటు చేసుకొని పంటలకు నీరు అందిస్తున్నారు. ఆయితే ,జనరేటర్ల నిర్వహణకు ఇంధన ఖర్చులు పెరగటంతో సాగుపెట్టుబడి భారం అధికమవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్రకటిత విద్యుత్ కోతలు విధించి రోజుకు 7 నుండి 8 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా జరుగుతుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో బిక్కుబిక్కుమంటున్నారు. విద్యుత్ కోతలతో వరి పంటలు ఎండిపోతున్నాయని మండలంలో ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. పంటలు ఎండిపోకుండా సకాలంలో సాగునీరు అందించేందుకు అధికారులు స్పదించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రోజుకు 6 గంటలు మాత్రమే కరెంటు వస్తుంది....

రోజుకు 6 నుండి 8 గంటల కరెంటు మాత్రమే వస్తుంది. వరిపంట పాలు పోసుకునే దశలో నీళ్లు లేక ఎండుతోంది. కెసిఆర్ సార్ ఉన్నప్పుడు 24 గంటల కరెంటు వచ్చేది. ఇప్పుడు మోటార్లు తిరగడం లేదు. తప్పనిసరై జనరేటర్ డిజిల్ ఇంజన్‌పెట్టి గంటకు 300 ఖర్చు పెట్టి వరి పోలానికి నీళ్లు పెడుతున్నాం. పెట్టుబడి కూడా వస్తదోలేదో. ప్రభుత్వం స్పందించి కరెంటు ఇవ్వాలి అని మునిగడప గ్రామానికి చెందిన యువ రైతు దొమ్మాట రవిందర్ తెలిపారు. మండలంలో అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి ఉంది.

# కూరెళ్లి శ్రీనివాసరెడ్డికి గురువందనం అవార్డు

ప్రజాపక్షం/కొండపాక :కుకునూరుపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కూరెళ్లి శ్రీనివాసరెడ్డికి మరో ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించింది. జీ తెలుగు న్యూస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించిన గురువందనం కాంక్లేవ్‌లో ఆయన గురువందనం అవార్డును అందుకున్నారు. విద్యారంగంలో విశేష సేవలు అందిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ కె.కేశవరావు, శాసనమండలి సభ్యుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి హాజరయ్యారు. జీ తెలుగు న్యూస్ చీఫ్ ఎడిటర్ భరత్‌కుమార్, పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పు దామోదర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సర్పంచ్ కృష్ణ రెడ్డి

ప్రజాపక్షం/వెల్దుర్తి:ప్రజలు నీటిని వృథా చేయకుండా పొదుపుగా నీటిని వాడుకోవాలని మెదక్ జిల్లా మాసాయిపేట సర్పంచ్ కృష్ణ రెడ్డి అన్నారు. మంగళవారం మాసాయిపేట లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం ఆయన మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావం తట్టుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, నీరు వృధా కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. మాసాయిపేట మండలంలో 6500 మంది జనాభా ఉన్నారని, 8 ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు ఉన్నాయని, నీటి ఎద్దడిని నివారించేందుకు గ్రామంలో 10 మినీ వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేస్తామన్నారు. మాసాయిపేట గ్రామానికి మిషన్ భగీరథ నీరు రావడం లేదని, వచ్చే కొద్ది పాటు నీరు ఒక ట్యాంక్ కూడా సరిగ్గా నిండం లేదని ఆయన అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో 35 బోర్లు ఉన్నాయనీ, వీటి ద్వారా ట్యాంక్ లకు నీరును అందించి సరఫరా చేస్తున్నామని వివరించారు. అలాగే గ్రామంలోని విధి లైట్లు, బతుకమ్మ నిమజ్జనం కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

# టాక్స్ చెల్లించని రెండు టిప్పర్లు ఒక ట్రాక్టర్ సీజ్

జిల్లా అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రత్యూష

ప్రజాపక్షం/వెల్దుర్తి:మెదక్ జిల్లా స్టేషన్ మాసాయిపేట జాతీయ రహదారిపై పన్ను చెల్లించని వాహనాలను అధికారులు సీజ్ చేశారు. పన్ను చెల్లించకుండా రోడ్డు పై వాహనాలు తిరుగుతున్నాయ నే సమాచారంతో వాహనాలను జిల్లా అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రత్యూష సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. తనిఖీ లో 2 టిప్పర్లు, ఒక ట్రాక్టర్ పన్నులు చెల్లించకుండా ఇష్టానుసారంగా రోడ్ల పై తిరగడంతో అట్టి వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ, రోడ్డు పై తిరిగే వాహనాలకు తప్పకుండా ట్యాక్స్ చేయించాలని లేనియెడల వాహనాలను సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. అలాగే లైసెన్స్ లేకుండా ఎవరు కూడా డ్రైవింగ్ చేయవద్దని మైనర్ బాలులకు మోటార్ వెహికల్స్ ఇస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె సూచించారు. రోడ్డుపైకి వస్తే వాహనదారులు సరైన పత్రాలు ఉండాలని ఆమె అన్నారు.

# 21 నుంచి పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు

వ్యాసరచన, ఫోటోగ్రఫీ, లఘు చిత్రాల పోటీలు

ప్రజాపక్షం/మెదక్ : విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా వివిధ సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. అక్టోబర్ 21న జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో అమరవీరులకు నివాళులర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన, ఫోటోగ్రఫీ, లఘు చిత్రాల పోటీలతో పాటు రక్తదాన శిబిరాలు, ర్యాలీలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విద్యార్థులు, యువత పోలీసుల సేవలు, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ తదితర అంశాలపై తమ ప్రతిభను ప్రదర్శించవచ్చు. లఘు చిత్రం నిడివి మూడు నిమిషాలకు మించకూడదని ఎస్పీ తెలిపారు. ఆసక్తి గలవారు తమ ఎంట్రీలను అక్టోబర్ 22లోపు జిల్లా పోలీస్ కార్యాలయంలోని పీఆర్వోకు అందజేయాలని సూచించారు.

# భూముల రీసర్వేపై అవగాహన కార్యక్రమం

ప్రజాపక్షం/మనోహరాబాద్:మనోహరాబాద్ మండలంలోని లింగారెడ్డిపేట గ్రామంలో భూముల రీసర్వేపై రైతులకు అవగాహన కల్పించేందుకు మంగళవారం ఆర్డిఓ బావయ్య ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల రీసర్వే ప్రక్రియ, దాని ప్రాధాన్యత, రైతులకు కలిగే ప్రయోజనాలపై అధికారులు, సంబంధిత ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, రైతులు రీసర్వే ప్రక్రియపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. భూముల సర్వే సక్రమంగా నిర్వహించడం ద్వారా భూ సమస్యలను తగ్గించుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ భూముల వివరాలను పరిశీలించుకొని, రీసర్వేకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, సర్పంచ్ పెంటగాడ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగరాజు తో పాటు పలువురు అధికారులు,స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలతో ఎండిపోతున్న వరి

### మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి



**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో అప్రకటిత విద్యుత్ కోతల కారణంగా కోత దశకు చేరుకున్న వరి పంటలు కళ్లముందే ఎండిపోతున్నాయని ముత్తారం మండల మాజీ ఎంపీపీ, లక్కారం గ్రామ సర్పంచ్ అత్తె చంద్రమౌళి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం ఆయన ప్రజాపక్షం ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ మండలంలోని రైతాంగం ఎంతో పెట్టుబడి పెట్టి, రాత్రింబగళ్లు కష్టపడి వరి పంటను కోత దశకు తీసుకువచ్చారని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి,వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎండిపోతున్న పంటలను కాపాడి,రైతాంగాన్ని నష్టాల నుంచి గట్టెక్కించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని,సంబంధిత అధికారులను కోరారు.

# పాత కక్షలు–పాల వ్యాపారి హత్య!

ప్రజాపక్షం/గోదావరిఖని : రామగుండం ఎన్.టి.పి.సి. అన్నపూర్ణ కాలనీకి చెందిన పాల వ్యాపారి వెంకటేశ్వరరావు హత్యకు గురయ్యాడు. రామగుండం సీఐ కృష్ణ కుమార్ తెలిపిన వివరాల మేరకు.. గత 30 సంవత్సరాల నుంచి పాల వ్యాపారం చేసుకుంటూ అన్నపూర్ణ కాలనీలో కుటుంబంతో వెంకటేశ్వరరావు నివసిస్తున్నాడు. అతడి ఇంటి ముందు ఉన్న నరేష్ అనే వ్యక్తితో వెంకటేశ్వరరావుకు పాత గొడవలు ఉన్నాయి.ఈ కారణంగా వెంకటేశ్వరరావుపై కక్ష పెంచుకున్న నరేష్ తన స్నేహితుడితో కలిసి సోమవారం రాత్రి వెంకటేశ్వరరావు ఇంటి వద్ద అతడిపై కర్రలతో దాడి చేసి హతమార్చారు.బాధిత కుటుంబీకుల ఫిర్యాదు మేరకు నరేష్, అతడి మిత్రుడిపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు సిఐ తెలిపారు.

# బతుకమ్మ వేడుకలకు సర్వం సిద్ధం



ప్రజాపక్షం/సుల్తానాబాద్: బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యగా సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు.6వ వార్డు కౌన్సిలర్ బాకం సాయికిరణ్ ఆదేశాల మేరకు నర్సయ్య కుంటతో పాటు మహిళలు బతుకమ్మ ఆడే ప్రదేశాన్ని బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో పూర్తిగా శుభ్రం చేయించారు.పండుగ వేళ పరిశుభ్రమైన వాతావరణంలో మహిళలు ఆనందంగా బతుకమ్మ ఆడేందుకు వీలుగా చెత్తాచెదారాన్ని తొలగించి, పరిసరాలను శుభ్రపరిచినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరెపల్లి హేమన్ రాజ్, మున్సిపల్ సిబ్బంది ఆనంద్ పాల్గొని పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుదాం

### సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని, అక్రమంగా తొలగించిన ఓటర్ల పేర్లను తిరిగి ఓటరు జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో క్యాండిల్ ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తూ, నియంతృత్వ ధోరణులతో అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ఎన్నికల కమిషన్‌ను తన రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించుకుంటోందని ఆరోపించారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వ్యవహారశైలి పక్షపాతంగా ఉందని విమర్శించారు.దేశంలో ఎన్నికల వ్యవస్థ ప్రారంభమైనప్పటి నుంచి ఇంత కఠినమైన నిబంధనలతో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) చేపట్టడం ఇదే తొలిసారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్న విద్యార్థులు, యువత, కార్మికులు, ప్రజలపై దేశద్రోహం వంటి తప్పుడు ఆరోపణలు మోపుతూ ఉద్యమాలను అణచివేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఫాసిస్టు విధానాలను తిప్పికొట్టేందుకు కార్మిక వర్గం, ప్రజాస్వామ్య శక్తులు ఐక్యంగా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్యతో పాటు రాజమల్లు, బ్రహ్మచారి,వీరగోని కిరణ్ గౌడ్,పూసల సంపత్,సదయ్య,విలాస్,వెంకటేష్,మంజూర్,శంకర్, రామచందర్, అరవింద్, ఆరేపల్లి సురేష్, కల్వల ఎల్లయ్య, మహంకాళి మల్లేష్, ఎనగందుల కుమార్, కుమ్మరి సత్యం ,పోగుల మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

# వెట్టిచాకిరి నిర్మూలనకు చైతన్యం అవసరం



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** సమాజంలో ఇంకా కొనసాగుతున్న వెట్టిచాకిరీ వ్యవస్థపై ప్రజల్లో చైతన్యం తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక నాయకులు గుండావేణ స్వామి పేర్కొన్నారు.ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల పర్యటనలో భాగంగా వెట్టిచాకిరీ నిర్మూలనపై ప్రదర్శిస్తున్న అవగాహన నాటక కార్యక్రమం మంగళవారం పెద్దపల్లి జిల్లాకు చేరుకుంది.స్థానిక నాయకులు గుండావేణ స్వామి ప్రత్యేక చొరవ తీసుకుని జిల్లా కలెక్టర్‌ను, కళాకారులను కోరడంతో మంగళవారం పెద్దకల్వల గ్రామంలో ఈ నాటక ప్రదర్శనను విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గుండావేణ స్వామి మాట్లాడుతూ సాంకేతికత విప్లవం సాధిస్తున్న ప్రస్తుత కృత్రిమ మేధ యుగంలో కూడా కొన్ని ప్రాంతాల్లో వెట్టిచాకిరీ వ్యవస్థ ఇంకా కొనసాగడం బాధాకరమన్నారు.కార్మికులు పని వదిలి వెళ్లకుండా వారి ధ్రువపత్రాలు,విలువైన వస్తువులను యజమానులు తమ వద్దే పెట్టుకుని తీవ్ర ఒత్తిడికి,బెదిరింపులకు గురిచేస్తున్నారని తెలిపారు.ఇలాంటి అన్యాయాలకు గురవుతున్న బాధితులు అధైర్యపడకుండా తక్షణమే 08069434343 నంబర్‌కు ఫోన్ చేసి సహాయం పొందాలని ఆయన సూచించారు.వెట్టిచాకిరీ వ్యవస్థ నిర్మూలనకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు.పెద్దకల్వల గ్రామంలో ఈ నాటక ప్రదర్శన ఏర్పాటుకు అనుమతి కల్పించిన జిల్లా కలెక్టర్‌కు,ప్రదర్శన నిర్వహించిన ఐజేఎం కళాకారుల బృందానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,కళాకారులు,తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### సుభాష్ నగర్‌లో కార్డన్ సెర్చ్ – 20 ద్విచక్ర వాహనాలు సీజ్ : సిఐ రంజిత్ రావు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సుల్తానాబాద్ సిఐ రంజిత్ రావు ఎస్సై చంద్రకుమార్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆదేశాల మేరకు సుల్తానాబాద్ పట్టణంలోని సుభాష్ నగర్‌లో మంగళవారం సుల్తానాబాద్ పోలీసులు కార్డన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వాహనాలను విస్తృతంగా తనిఖీ చేయగా, సరైన పత్రాలు లేని 20 ద్విచక్ర వాహనాలను పోలీసులు సీజ్ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించిన ఆయన,గుర్తుతెలియని వ్యక్తులకు బ్యాంకు వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ తెలియజేయరాదని సూచించారు.అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా జాగ్రత్త వహించాలని, ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.అతివేగం మరియు మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ ఎస్ఐ చంద్రకుమార్,ఎస్ఐ అశోక్ రెడ్డి తదితర పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా దసరా మహోత్సవ ఛాంపియన్ ట్రోఫీ ప్రారంభం



**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తా రం మండలం పారుపల్లి గ్రామంలో దసరా మహోత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేస్గిన దసరా మహోత్సవ ఛాంపియన్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ అత్యంత వైభవంగా ప్రారంభమైంది. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు,మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం,పారుపల్లి గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్, జిల్లా కార్యదర్శి అంబటి చంద్రమౌళి,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ తలపల్లి కుమార్ గౌడ్,కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్,యువజన అధ్యక్షులు బక్కతట్ల వినీత్,గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్ కలిసి ఈ టోర్నమెంట్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ క్రీడల ద్వారా యువతలో ఐక్యత, స్నేహభావం, క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే ఈ టోర్నమెంట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు, స్థానిక యువతీ యువకులు, మరియు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు. టోర్నమెంట్ నిర్వాహకులు సాయి కిరణ్, పవన్, కౌశిక్ ఈ క్రీడా పోటీలకు హాజరైన క్రీడాకారులందరికీ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# పెద్దపల్లిలో ఎఫ్ఎస్ఎస్ఎఐ లైసెన్స్ & రిజిస్ట్రేషన్ మేళా



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** పెద్దపల్లి జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వాహకుల (ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు) కోసం ఎఫ్ఎస్ఎస్ఏఐలైసెన్స్, రిజిస్ట్రేషన్ మేళా నేడు నిర్వహించనున్నట్లు జిల్లా ఆహార భద్రత అధికారి తెలిపారు.ఈ మేళా పెద్దపల్లి నందు ఇంటిగ్రేటెడ్ జిల్లా కార్యాలయ సముదాయం (ఐడిఒసి), గది నెం. 104 లో, ఉదయం 11.00 గంటల నుంచి నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రతా కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించబడుతోందని తెలిపారు.ఆహార వ్యాపార నిర్వాహకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు పొందడం లేదా రెన్యువల్ చేసుకోవాలని ఆమె సూచించారు. ఇతర వివరాల కొరకు 9666587569 మొబైల్ నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

# పారుపల్లి ఘటనపై ఎసిపి విచారణ



**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న వివాదంపై పోలీస్ యంత్రాంగం దర్యాప్తును వేగవంతం చేసింది. గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో పాటు మరో యువకుడికి మధ్య జరిగిన ఘర్షణకు సంబంధించి నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసుపై రామగుండం ఎసిపి మాదత రమేష్ మంగళవారం ప్రత్యేక విచారణ చేపట్టారు.బాధిత పారుపల్లి గ్రామాన్ని సందర్శించిన ఎసిపి, ఘటనకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసు దర్యాప్తులో భాగంగా స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ విచారణా కార్యక్రమంలో ముత్తారం ఎస్సై రవికుమార్, రామగిరి ఎస్సై శ్రీనివాస్‌తో పాటు పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ స్పీకర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి భవిష్యత్ లో మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలంగాణ ఉద్యమకారుడు పోసాని శ్రీనివాస్ యాదవ్ ఆకాంక్షించారు. మధుసూదన చారి జన్మదిన వేడుకలు మంగళవారం పెద్దపల్లి స్ఫూర్తి దివ్యాంగుల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి,పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మధుసూదన చారి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎండీ జహంగీర్,శ్రీనివాస్,అన్వేష్, షరీఫ్,మంచు రామస్వామి,నర్సయ్య,రిషి,జబీర్,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చాటిన సుల్తానాబాద్ గురుకుల విద్యార్థులు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సుల్తానాబాద్ గురుకుల పాఠశాల విద్యార్థులు పీ. బన్నీ, పీ. శివరాం హన్మకొండలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పెద్దపల్లి జిల్లా తరపున పాల్గొని తమ ప్రతిభను చాటారు.రాష్ట్రస్థాయి క్రీడా వేదికపై జిల్లా తరపున పోటీ పడిన ఈ విద్యార్థులను సుల్తానాబాద్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కె. కోటి, ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్, పీఈటీ సురేందర్ అభినందించి,వారి కృషి, పట్టుదల ప్రశంసనీయమని కొనియాడారు.భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు విజేతలను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.